## కామెడీ కథ

# బాబోయ్ బూచి

**"హలో గురూ!" ఎవరో పిలిచినట్టుగా అనిపించి చుట్టూ చూశాను. ఇంతలోనే వెనక ంచి సుడిగాలిలా వచ్చి- "హలో గురూ! ఎలా ఉన్నావ్? నన్ను గుర్తుపట్టావా' ' అంటూ ఒక్కసారిగా నా మీద పడి నా కుడిచే తిని అలవోకగా దొరకబుచ్చు పని అదే పనిగా క్రిందికి పైకీ బలంగా ఊపేస్తోందో నల్లని ఆకారం.**

చెప్పొద్దూ అతన్ని చూసి ఒక్కసా ా జడుసుకున్నాను. వాడి మొహం ఈడ్వ, ది వాడి దృష్టిలో షేక్‌హాండ్ కాబోలు జబ్బ ఊడిపోయేలా ఉంది. అసలే తలనొప్పిగా ఉం ని ఆఫీసుకు హాఫ్ డే లీవు పెట్టి, ఆఫీసు ాటుతున్నాను. ఇంతలో ఈ ఆకారం ఆక్రమ జరగడంతో ఉన్న మతి కాస్త పోయి, మెదడ మొద్దుబారిపోయింది.

వాడెవడో భగవంతుడికెరుక, ఒక ్బనవ్వు నవ్వి, ముందు ఆ ఊపుడు కార్యక్ర ఆపాలని, ఓ నవ్వు నీరసంగా నవ్వి, చేతిని బలంగా వెనుకకు లాగుకుంటూ- "ఆ.. ఆ ఫైన్, నువ్వు నువ్వు'' అన్నాను. నలిగిపో న్న నా చేతిని చూస్తూ.

"ఆ నేనే చెప్పు, చెప్పు..'' అంట నేను తనను గుర్తు పడుతున్నాననుకుని మరిం ఉత్సాహంతో చేతిని యింకా గట్టిగా నలి స్తోందా ఆకారం.

ఎలాగైతేనేం, మొత్తానికి చేతిని వెనుక తీసుకోవడంలో విజయం సాధించాను. కిస్తాన్ నుండి కాశ్మీరుకు పూర్తి స్వాతంత్ర్యం నంత ఆనందం కల్గింది. కానీ అప్పటికే చె య్య రక్త సంచారం లేక తెల్లగా పాలిపోయింది.

"సారీ అండీ! ఎవరో సరిగ్గా గు రావట్లేదు..'' పూర్తిగా అన్నానో లేదో గానీ-

"అండీ ఏమిట్రా వెధవాయ్! నేను చిన్ననాటి ఫ్రెండుని అవతారాన్ని'' అంటూ గట్టిగా వీపు మీద చరిచాడు. అది చెయ్యికాద ఇనప గుండులా ఉందేమో, వీపు విచ్చుకుపో నట్లు అనిపించింది. ఒక్క ఉదుటున అఆ అని మూలిగి, అతను అన్న వెధవాయ్ అన్న దాన్ని ఎవరన్నా విన్నారేమోనని ఖంగారుగా . టూ, ఇటూ చూసాను. అసలే ఆఫీసులో క పెద్ద హోదాలో చచ్చానేమో ఎవరైనా ఈ ృశ్యం చూస్తే పరువు పోతుందని, ఈసారి అతని చేయి నేను పుచ్చుకుని వడివడిగా బయటకు అడుగులు వేసాను.

"అదేమిటిరా అలా ఎక్కడికి ఈడ్చుకుపోతున్నావ్, ఉండరా!'' అరుస్తున్నాడు అతను.

ఇలా ప్రతీ మాటకీ "రా'' అని చిరపరిచితుడులా పిలుస్తూ ఉంటే, దొండపాదు నిండా గొంగళీ పురుగులు పట్టినట్టు ఒళ్ళంతా జలదరిస్తోంది.

ఎలాగయినా ఇంటికి తొందరగా వెళ్లాలనే ఉద్దేశ్యంతో చిరాగ్గానే- "ఆ... అదే సరిగ్గా గుర్తు రావట్లేదు'' అన్నాను. నిజంగానే ఈ ఆకారాన్ని ఎక్కడా చూసిన గుర్తురావట్లేదు. మనిషిని చూస్తే నల్లని నలుపు, కళ్లు చింతనిప్పుల్లా ఎరుపు, జుట్టుకు ఏం రాసి చచ్చాడోగానీ, గుండుకు అంటుకుపోయి, జిడ్డుగా కంపుకొడుతోంది. దానికితోడు వేడికి దగ్గర పడిన ప్లాస్టిక్ సీసాలా వీలైనంత అసహ్యంగా ఉన్నాడు. ఆరునూరైనా, నూరు యింకేమైనా అయినా, ఈ ఆకారంతో ఎప్పుడూ, ఎక్కడా పరిచయం లేదనిపిస్తోంది.

"నేను నీతో కలిసి ఐదు వరకూ చదవలేదూ? మేము మీ పక్క ఇంట్లోనే ఉండేవాళ్ళం. సూరయ్య మేస్టారి క్లాసులో ఎప్పుడూ నేను దెబ్బలు తినేవాడిని కదరా? ఒకసారి నువ్వు, నేను కలిసి రాత్రి చదువుకునేప్పుడు కరెంటుపోతే నన్ను చూసి 'కొరివి దెయ్యం' అని నువ్వు ఏడవలేదూ?'' అంటూ పాత జ్ఞాపకాలను పెద్ద గునపంతో తవ్వేస్తున్నాడు. వీడి మెమరీ పవరు మండిపోను. ఇదంతా ఇరవయ్యేళ్ల క్రితం మాట. నేను సరిగ్గా ఇంటర్ ఫ్రెండ్సునే గుర్తుపట్టలేకపోతున్నాను. వీడు ఐదవ తరగతి వరకూ చదివిన తరువాత నన్ను ఎలా గుర్తు పట్టాడు? చిన్ననాటి ఫొటో చూసి, పెద్దయ్యాక ఆకారం ఎలా ఉంటుందో ఊహించి బొమ్మ వేసే బ్రహ్మ సినిమాలో మోహన్‌బాబులా చూపి. ప్పుడు 'నిజ జీవితంలో ఇలాంటి వాళ్లు ఎవరైనా ఉంటారా?' అనుకున్నాను. ఇప్పుడు వీణ్ణి చూస్తున్నాను. అని అనుకుంటూ పాత సి. మాల్లో శాంతకుమారిలా రింగులు తిప్పుతూ వెనుకకు వెళ్లిన చాలాసేపటికి అతను నా స్మృతిపథంలోకి వచ్చాడు. వెంటనే చీకట్లో వాడిని చూసిన క్షణం మళ్లీ గుర్తువచ్చి గుండె మరోమారు గింగిర్లెత్తింది.

"నువ్వు కూర్మావతారం కదూ? ఈ ఊరెప్పుడొచ్చావ్'' అంటూ, "మీ అమ్మగారు, నాన్నగారు బాగున్నారా'' పలకరింపుగా అడిగాను. వెంటనే రెండు సీసాలు గుద్దుకుంటున్నట్టు నవ్వి, "మరీ అంత మతిమరుపయితే ఎలారా? నా పదవ ఏటనే కదా మా నాన్న మమ్మల్ని వదిలేసి పక్క వీధిలో నాటకాలు వేసే నాంచారితో వెళ్లిపోయాడు'' అంటూ అదేదో చరిత్రలో గుర్తుపెట్టుకుని స్వర్ణాక్షరాలతో లిఖించదగిన అంశం లాగా, దాన్ని తప్పనిసరిగా గుర్తుపెట్టుకోవాలి అన్నట్టు అన్నాడు.

మళ్లీ తనే అందుకుంటూ, "పది, పలుమార్లు పల్టీకొట్టడంతో చదువుకు స్వస్తి చెప్పి యిన్నాళ్లూ వ్యవసాయం చేసాను. చివరకు అదీ అచ్చిరాక, ఉన్న పొలం అమ్మేసి ఇక్కడేదైనా బిజినెస్ చేద్దామని వచ్చాను. అన్నట్టు ఈమధ్యే నాకు పెళ్లి అయ్యింది'' అంటూ ఇరవయ్యేళ్ల రీలుని నా కళ్ల ముందు గిర్రున తిప్పాడు.

నాకేమో ఒక పక్క తల బద్దలైపోతోంది. వీడు చూస్తే వదిలేలా లేడు. అనవసరంగా లీవు పెట్టాను. ఏదో రకంగా ఆఫీసులోనే కాలక్షేపం చేస్తే పోయేది అనుకుంటూ, నా అదృష్టాన్ని తిట్టుకుంటూ "మీ ఇంటి పేరు బంకా?'' అన్నాను కోపంగా.

అంతే అమాంతంగా, ఎన్టీఆర్ సినిమాల్లో తన చెల్లెల్ని కౌగలించుకున్నట్టు గట్టిగా పట్టేసుకుంటూ, "అమ్మయ్య ఇప్పటికి దార్లోకి వచ్చావు- నేనే బంకా కూర్మావతారం'' అన్నాడు వీరావేశంగా.

నా పక్క టెముకలు పటపటమనటంతో ఇవాళ్టితో నా పనైపోయిందనుకుంటూ నేనూ గట్టిగా పెనుగులాడాను. చావు మీదకి వచ్చినప్పుడు వచ్చే పిచ్చిబలంతో పోరాడి చివరకు చావు తప్పి, ఒళ్లు నలిగిపోయి ఊపిరి కూడా తీయలేక ఆయాసపడుతూ, అతని యమపాశం నుండి విడుదల పొంది- "నాకు అర్జంటు పని ఉంది. ఇంకోసారి కలుద్దాం'' అన్నాను.

"అదేమిటీ నీ వివరాలు చెప్పకుండానే వెళ్లిపోతావా?'' అంటూ మరోసారి వీపుమీద చరచబో



యిన అతనిని చూసి పులిపంజా నుండి తప్పుకున్న జింకలాగా ఒడుపుగా తప్పుకున్నాను.

''ఏముంది, నేనీ కంపెనీలో సేల్స్ ఎగ్జిక్యూటివ్‌గా చేస్తున్నాను. నాకు పెళ్ళయి ఐదు ఏళ్ళయ్యింది. ఏడాదిన్నర వయసు బాబు. ఈ పక్కనే మా ఇల్లు'' అని క్లుప్తంగా ముగించాను.

''సర్లేరా ఇల్లు పక్కనే అంటున్నావ్! ఒక్కసారి రమ్మని పిలవ్వేరా'' మొహం మీదే అడిగాడు ముష్టి వెధవలా.

వెంటనే ఓ నవ్వు నవ్వి - ''అయ్యో సారీ! ఒకసారి తప్పకుండా మా యింటికి రావాలి సుమా'' అన్నాను యింక ఈసారికి వదిలేయ్ అన్నట్టు ప్రార్థిస్తున్నట్లుగా.

''ఎప్పుడో ఎందుకోయ్, ఇప్పుడు నీతో వచ్చేస్తే ఇల్లునీ మా చెల్లినీ కూడా చూసినట్లుంటుంది'' అన్నాడు అవతారం లేడికి లేచిందే పరుగులా.

లేని ఓపిక తెచ్చుకుని నీరసంగా ''పద'' అన్నాను. ఇంటి దగ్గర మా ఆవిడ అవతారాన్ని చూసి మాంత్రికుడు మంత్రజలం చల్లినప్పుడు పడిపోయే రాజకుమారిలా దభేల్ మని పడిపోబోయి తమాయించుకుంది. ఏదో సర్కస్ జంతువుని చూసినట్లు గొంతు తడారిపోయి, మిడిగుడ్లు వేసుకుని చూస్తూ ఉండిపోయింది. ఆపైన తేరుకుని మంచినీళ్లు తెచ్చిచ్చింది. పరస్పర పరిచయం అయిన తరువాత అవతారం అందుకుని, '' అమ్మా ఈ వెధవకి ఖంగారింకా తగ్గలేదు. ఇప్పుడెందుకురా అంటే ఒట్టు పెట్టి మరీ తీసుకువచ్చాడు. నువ్వు వేడివేడిగా పకోడీలు వేసావంటే వెచ్చవెచ్చగా లాగిస్తూ ఇద్దరం బాల్యాన్ని నెమరేసుకుంటాం'' అని ఏమంటావన్నట్టు నావైపు చూసాడు.

వాడి మాటలకు నా మొహంలో నెత్తురు చుక్కలేదు. పకోడీలు వేయమని ఎంత తేలిగ్గా చెప్పేసాడు. పైగా అవి తింటూ బాల్యాన్ని నెమరు వేస్తాడా కుంక, నన్ను తినేస్తే సరి కసిగా తిట్టుకుంటూ- ''అవును పద్మా వీడికి పకోడీలంటే భలే ఇష్టం'' అన్నాను వెర్రి నవ్వుతో.

వేసిన పకోడీ వాయిలన్నీ లాగిస్తూ, మధ్య మధ్య నా బుర్ర నంజుకుంటూ, టీ తాగి వెళ్ళొస్తానని లేచాడు. హమ్మయ్య అనుకుని మాటవరసకు - ''అప్పుడే ఏమిట్రా కాసే

**శ్రీధర ఎస్.వి.ఎ.కె.కుమార్**

పుండు'' అనేలోపే ''అబ్బా మళ్ళీ బఁ ంతం, సరే తప్పేదేముంది. భోజనం చేసి వెళః మలే'' అన్న వాడి మాటలు విని మూర్ఛరోగి‹ కింద పడబోయి ఆపుకున్నాను. నా శ్రీమ నేను అన్న మాటలకి నా వైపే కొరకొరగా చూ స్తోంది. ఇంతలో అంతవరకు నిద్రపోతున్న మా అబ్బాయి లేచి వాణ్ణి చూసి బూచి బూచి అంటూ ఆరున్నొక్క రాగం తీసాడు. వె త్తానికి తినడమే ప్రధాన కర్తవ్యం అనే విధం సిగ్గు లేకుండా లాగించి బ్రేవ్ మనిపించాడు. ాడు రోజులు భోజనం చేయనివాడు కూఁ అలా తినడేమో!


భోజనాలయ్యాక జీడిపాకాల్లాంటి సీరియల్స్ గురించి పది నిముషాలు లెక్చరు పీకి, మళ్లీ తప్పక వస్తానని భరోసా యిచ్చి, తన యింటికి రమ్మని ఎడ్రస్ యిచ్చి కదిలాడు సదరు అవతారం.

నాకైతే వాడి మూలంగా కలిగిన ఒంటి నెప్పులు తగ్గటానికి మూడు రోజులు పట్టింది. అప్పటి నుండి రోడ్డు మీదకి రావాలంటే వాడెక్కడ కనపడతాడోనని నక్కి- నక్కి- వెళ్ళేవాడిని. వాడెప్పుడైనా కనపడితే చాలు, వెన్నులో వణుకు ప్రారంభమై, చేతులు కాళ్లు చల్లబడేవి. అది మొదలు ఆదివారం వచ్చినప్పుడల్లా మమ్మల్ని ఉద్ధరించి, మేము వాళ్లింటికి రావట్లేదనీ, అందుకు బాధ పడుతున్నాననీ మమ్మల్ని రమ్మని పిలవడానికే ఎన్ని పనులున్నా మానుకుని ప్రత్యేకం వస్తున్నాననీ చెప్పేవాడు.

పోనీ మనం కూడా ఓసారి వెళితే ఈ బాధ పోతుందేమోనని ఓ ఆదివారం పొద్దున్నే వాడింటికి చేరుకున్నాం.

అదే సమయానికి గుమ్మం దిగుతున్న అవతారం- ''మీ ఇంటికేరా బయలుదేరాను. నువ్వే వచ్చేసావా?'' అన్నాడు తప్పు జరిగిపోయినట్లు.

నీకీ అవకాశం ఈసారి ఇవ్వకూడదనే ఇంత ఉదయమే బయలుదేరానని కసిగా అనుకుంటూ లోపలికి నడిచాను. ఈలోగా అవతారాన్ని చూసి



## ప్రేమాయణానికి ఫుల్‌స్టాప్?

**సల్మాన్ ఖాన్-ఐశ్వర్యారాయ్‌ల ప్రేమాయణం గురించి చాలా కాలంగా వినిపిస్తున్నదే అయినా ఈ విషయమై ఇంతదాకా ఎలాంటి ఖండించడాలూ చేయలేదు ఐశ్వర్య. అయితే తాజాగా ఏమైందో ఏమో మరి ఓ షూటింగ్ సందర్భంలో కలిసిన జర్నలిస్టులతో ఈ విషయమై తెగేసి చెప్పేసింది ఐశ్వర్య. సల్మాన్‌తో తనకెలాంటి అనుబంధాలు లేవని, ఇవన్నీ కట్టు కథలనీ కొట్టిపారేసింది. ఇందుకు నిదర్శనంగా అన్నట్టు సల్మాన్ బావమరిది అతుల్ అగ్నిహోత్రి దర్శకత్వం వహిస్తున్న చిత్రం నుంచీ ఐశ్వర్య తప్పుకుంది కూడా.**

మళ్లీ మావాడు రాగం అందుకున్నాడు. తొందరగానే భోజనాలు ముగించి బయలుదేరాం. ఇంతలో అప్పుడే ఏమిటి- అంటూ మరో గంట సేపుం తినండంటూ పకోడీలు తెచ్చాడు. అవి ఓ నాలుగు రోజుల కంపు కొడుతూ పరలోక యాత్రకు పనికొచ్చేట్టున్నాయి.

వీటిని ఏ స్వీటు షాపులో అడుక్కు తెచ్చాడో నని తిట్టుకుంటూ రాని బ్రేవ్‌లు నాలుగు తెచ్చుకుని- ''అబ్బే ఇప్పుడే కదా భోజనం చేసాం. ఇప్పుడెందుకు?'' అంటూ బయట పడ్డాము.

ఆ ఘట్టం అలా ముగిసింది.

కానీ అవతారం దాడులు మాత్రం తప్పలేదు.

ఆదివారం ఎప్పుడు కాలింగ్ బెల్ శబ్దం అయినా 'బాబోయ్ అవతారమేమో' అనుకునేవాళ్లం. అది విని మావాడు, మరి వాడికేం అర్థం అయ్యేదో, కెవ్వుమని గుక్క పెట్టేవాడు. అనుకున్నట్టే చాలాసార్లు అదృష్టం మమ్మల్ని వెక్కిరించేది. సినిమా భాషలో అయితే విధి వక్రించి, పరిస్థితులు వికటించేవి.

అలాగే ఓ ఆదివారం సతీసమేతంగా వచ్చాడు అవతారం.

తాను ఈ ఊరు విడిచి వెళ్లిపోతున్నాననీ, మళ్లీ ఎప్పటికో కలయిక అంటూ దీనంగా మొహం పెట్టాడు.

కానీ నాకు మాత్రం ఆ మాట వినేసరికి పిచ్చి సంతోషం వచ్చేసింది. సంతోషంతో కళ్లు చెమ్మగిల్లాయి. ఆవేళ మాత్రం ఎప్పటికన్నా ఎక్కువగా కుదిపేసాడు. బహుశా ఫినిషింగ్ టచ్ ఏమో కానీ, దెబ్బకి తుఫానుకి విరిగిన కోనసీమ కొబ్బరి చెట్టులా అయిపోయాను. అయితే అయ్యాను కానీ, వాడు వెళ్లిన మరుక్షణం తలుపులేసేసి ఒళ్లుతెలీని పిచ్చి గంతులేసేసాను. ఇంతలో మళ్లీ కాలింగ్ బెల్ శబ్దం విని మా ఒళ్లు చల్లబడిపోయింది.

అది విని నేను, మా ఆవిడ ఒక్కసారిగా 'బాబోయ్ అవతారమేమో' అనుకున్నాం. ఇలా ఎప్పటి నుండో మేము అనుకోవడం, అనుకున్న వెంటనే వాడు రావడం, మా వాడు 'బూచి బూచి' అని ఏడవడం వలన కాబోలు, మావాడికి అవతారం రాకకి అది సిగ్నల్‌లా అనిపించింది. ఇంకా మేము తలుపు తీయనేలేదు.

మావాడు మాత్రం నన్ను చుట్టేసుకుంటూ 'బాబోయ్ బూచి' 'బాబోయ్ బూచి' అంటూ ఏడుపు లంకించుకున్నాడు.

దాంతో మేము నవ్వు ఆపుకోలేక నవ్విన నవ్వుకి పొద్దున్న నుంచి పడిన బాధను మర్చిపోయాం.

ఈలోగా తలుపు తీసుకుని లోపలికి వచ్చిన మా తమ్ముడు, ఏకకాలంలో నవ్వుతున్న మమ్మల్ని, ఏడుస్తున్న మా అబ్బాయిని వింతగా చూస్తూ అలాగే ఉండిపోయాడు. *